

ముసురు పట్టినట్టే వుంది.

బంగాళాఖాతంలో యెక్కడో వాయుగుండం కాబోలు. బస్తీల వాన పడుతున్న సంగతి కిటికీలో నుంచి కొంచెం తెలుస్తూనే వుంది.

గడియారం ఐదు కేసి పరిగెడుతోంది. నా వ్రేళ్ళు టైప్‌రైటర్ మీదున్నా మనసెక్కడో వుంది. దర్జా దండం కడిగితే వడగళ్ల వాన అన్నట్లు మా వాసాకెటి నా నెత్తి మీదకి.

బాస్ రూమ్‌లో 'బెల్' మోగింది. 'సార్' వంపులా రాముడు యిట్టే తిరిగొచ్చి 'రమ్మంటున్నా' రన్నాడు. నా వొళ్ళు మండిపోయింది.

మా 'బాస్' మంచివాడని మొన్నీ మధ్య దాకా నాకు నమ్మకం వుండేది. కాస్త కోపిష్టి అయితేనేం నాపట్ల మంచివాడు అనే వాణ్ణి. ఒకరిద్దరు క్లార్కుల కిది కోపకారణం అయింది కూడాను. కాని ఆయన యీ 'మాట' దక్కించుకొనేలా లేడు. ఇవాళ మా డైరెక్టర్ నా కళ్ళకి వుత్త ఉడుకు మోతుగా కనపడ్డాడు.

ఎంత టైపిస్టునైతే మాత్రం నాకూ ఓ జీవితం వుంటుందనుకోనక్కర్లా. పోనీ యిది యిరవైయ్యో శతాబ్దం కదా కాస్త అలా నటించవచ్చుగా!

కాని యీ దుఃఖమంతా నా లోపల పూర్తి కాకుండానే నేను మా 'బాస్' దగ్గరి కెళ్ళి డ్రాఫ్టు తెచ్చుకుని మరీ వచ్చాను.

ఎన్నడూ లేనిది యివాళ మా 'బాస్' నేను 'యస్సార్' పోజులో ఆయన దగ్గరకు వెళ్ళేసరికి నవ్వుతూ వున్నాడు. ముసిముసిగా ఎర్రని పళ్ళు కనపడేలా నవ్వుతున్నాడు. అది నవ్వుకాదు, 'వల'. యజమాను లందరి దగ్గరా యీ ఆయుధముంటుంది.

''కాస్త యిది అర్జెంటు..ఆ డామ్‌ఫూల్ లాయర్ ఆలస్యంగా పంపించాడు డ్రాఫ్టు...'' అన్నాడు.

నేను నవ్వుతూ 'అలాగే సార్' అంటూ యివతలికి వచ్చాను. ఇవతలికి వొచ్చి దుఃఖపడ్డాను.

ఎంత టైపిస్టునైనా, చేతి క్రింద వుద్యోగినే అయితే మాత్రం నాకూ యిరవై నాలుగేళ్ళ వయస్సూ, ఐదడుగుల నాలుగంగుళాల పొడవూ వున్నాయి కదా! కాస్త 'సొంత లైఫ్' వుంటుందనుకోనక్కర్లా...

కాని యిప్పుడెన్నుకొని యేం లాభం! టైప్‌రైటర్ మీద ''వడవడా'' బాదుతున్నాను. జ్ఞానం మొదలే వుండాల్సింది [illegible] వుండాల్సింది!

పాతికేళ్ళు వస్తున్నా నా కామాత్రం తెలివితేట లుండాల్సింది.

సాయంత్రం సినిమాలాంటి ఓ అందమైన అమ్మాయి నా కేసి శుభ ముహూర్తాన నవ్వి ''హో అందమైన పురుషుడవు సుమా'' అన్నట్లు చూస్తుంది. ఫలానా రోజు మనం అలా వెళ్దామా అంటే 'ష్యూర్' అనో 'విత్‌ప్లెషర్' అనో అంటుంది. అదే జ్ఞానం యిది వరకే వుంటే ఈ అరగ చాకిరీ తప్పేది కదా!

అవతల వాన తెరపి యిచ్చింది కాబోలు. జనం, బళ్ళూ అన్నీ తోసుకుపోతున్న సందడి వినబడుతోంది.

నేను మాయతో సరిగ్గా ఐదు గంటలకి బ్రాడ్వే థియేటర్‌కి వస్తానన్నాను. అక్కడి నుంచి యెక్కడికేనా పారిపోదామన్నాను. కాని కర్మ! ఐదు ఇరవై అయిపోయింది. నేనింకా బానిస చాకిరీ చేస్తున్నాను.

బాస్ 'నోట్సు' అది ఎంతట ''పారేద్దామా'' అని వుంది. ఇంచుమించు అంతపని చేశాను. అవతలికి పరిగెత్తాను. 'లిఫ్టు' కేసి వెళ్ళనేలేదు. మూడంతస్తులు మెట్లు తప్పించి మెట్లు మీదకి గెంతుతూ దిగేశాను.

''నేనో అమ్మాయికి డేట్ యిచ్చాను సార్!''

''నా కివాళ అప్పాయింట్‌మెంటుందండీ''

క్రింద పెద్ద వానే కురిసింది. జనం యింటి మొహం పట్టి 'సోలో'మని పోతున్నారు. ఎవరో వెంట తరుముతున్నట్లు పారిపోతున్నారు!

'చితచిత' లాడుతున్నాయి రోడ్లు. బురద! కార్లకీ, బస్సులకీ అదేదో నాటి ప్రజ్ఞలాగే వుంది. 'బ్రా బ్రా' మంటూ గొప్ప విసురుగా పోతున్నాయి!

చిరాగ్గా వుంది. పరాగ్గా కూడా వుంది. ఛీ!ఛీ! పాడు నగరం. ఓ ఆగస్ట్, నవంబరూ అనే తేడాలేదు. వేళాపాళా లేకుండా చెప్పా పెట్టాకుండా వచ్చేయడమే!

జడివాన జల జలా... .

ప్యాంటు మడత పెట్టుకుంటే... హాహా! యిదివరకింత పట్టింపు వుండేదికాదు. కాని యిప్పుడు ప్యాంటు నలిగిపోడం నాకిష్టంలేదు.

మాయతో పరిచయమయ్యాక నాకు తెలీకుండానే నాలో యిలాంటి 'నాగరికత' బాగా పెరుగుతోంది!

చిన్న తుంపర........

మబ్బుల మీద ఇంద్రధనుస్సు రథం పెద్ద ఆర్భాటంగా ఉరుముతో పోతోంది! క్రింద నాలుగు చక్రాల రథాల మీద జనం పారిపోతున్నారు. ఇళ్లకి ఉడాయిస్తున్నారు.

ధాద! ధాద!! జడి జడిగా వాన!

ఆరగంటేనా అయ్యుంటుంది. బోలెడు మంది ఆడపిల్లలు అందంగా, అందం లేకపోయినా వొయ్యారంగా, యిలా, అలా పోతున్నారు.

సుజాతలు, సుబ్బులు, మరియమ్మలు, యమునలు, కావేరులు, ఈస్తర్లు ఈనాటి అందరూ 'వర్కింగ్ లాస్'లు! వొయ్యారంగా చీరె కుచ్చెళ్లను చేతులెత్తి వొకవేపుకి యిలా పైకెత్తి పట్టుకుని చినుకులకీ చినుకులకీ మధ్య నుంచి పోతున్నారు.

నా ప్రక్కనించే 'బర్రు'న ఆర్. టి. సి. బస్సు దూసుకుపోయింది. పొగరు. చూసుకోగాదూ! డేర్‌హౌస్ అంటూ అంతెత్తు భవనం, కాని దాని ముందు యిలా చితచితా బురద నీళ్లూ.....

అదీ, నాకర్మ కాకపోతే నా మీదే చల్లిపోవాలా? ఒక్క గెంతు వేశాను. ఫుట్‌పాత్ మీదకి!

ఇంచుమించు ఓ పెద్దమనిషి మీద పడ్డాను. తప్పు నాదే అనుకోండి కాని ఆ పెద్దమనిషి మాత్రం మంచివాడా? చూడండి మరి.

చీకట్లు తొందరగా ముసురుకున్నాయి. ముసురు ముసిరి వానపడుతోంది. గాలివానో, గగ్గోలు వానో వస్తుందని జనం పారిపోతున్నారు. ఇదేమీ పట్టించుకోకుండా తమలపాకులకు తాపీగా సున్నం రాస్తుంటూ త్యాగరాజ కీర్తనొకదానిని అంతకు క్రితమే నోట్లో వేసుకున్న సోగాకుతో నమిలేస్తూ నిశ్చింతంగా పోతున్నాడు.

పోడా మరి!

లుంగీ పంచె యిలా ఎత్తి అంత పైకి నడుంకి కట్టేసుకున్నాడు.

నే నింకా పూర్తిగా మీద పడకుండానే 'సారీ' అన్నాను. ''తప్పుకుంటా''డనే ఆశతో.

''ఎవ్వాయన్యా! సారీ!'' అని కసిరి, చూసుకుని పోవయ్యా అనే అర్థంతో యింకా ఏమో అని మళ్లీ ఆకులకు సున్నం రాసుకుంటూ వెళ్ళిపోయాడు.

నేను లోపల లోపలే తిట్టుకున్నాను.

ఆరోజు కూడా యిలాగే జరిగింది. తొలిసారి నా జీవితంలో మాయ అడుగు పెట్టిన రోజు కూడా యిలాగే వుంది వాతావరణం. కాని ఆతర్వాత ఎంత హాయిగా వుందని. మాయ అంటే మిస్ మాయాదేవి. ఆమె గురించి నేనెంత చెప్పినా యింకా చాలదనే అనిపిస్తుంది. అంతకన్న యెక్కువ గ్లామర్ ఆమెలో వున్నదని మీరు చూస్తే అనుకుంటారు.

సరోజాదేవి మెడ మీద వైజయంతిమాల మొహం, మాలాసిన్హా కళ్లు అతికి నట్లుంటుంది మాయ. ఆకళ్ళు చాలా పెద్దవి. మనల్ని 'వెధవా' అన్నట్లు చూస్తున్నాయో, 'డార్లింగ్' అంటూ పలకరిస్తున్నాయో చెప్పుకోడం కష్టం. గొప్పగా వుంటాయిగా అమ్మాయి మాటలు 'రెమింగ్టన్' మెషిన్‌లా పరిగెడతాయవి!

ఆమె చూస్తే ఆచూపులో రెండర్థా లుంటాయి. నవ్వితే చాలు! ఆనవ్వు కైపులో నుంచి మనం మరచి పోయి సీకారు క్రిందో పడిపోడం ఖాయం.

ఆరోజు ఆగస్టు నెల ముప్పయ్యా? అవును. లేకపోతే నేను ఖాళీ జేబు తడుముకుంటూ నడక సాధన ఎందుకు చేస్తుంటానూ?

తనేమో...ఏమో మరి ఎలా వస్తుందో, అంతకుముందు చూస్తేగదా తెలిసేది, కాని, అంగవ్వ

వాయుకన్ వీధిలో నుంచో ఆరుమ్గగం లేన్‌లో నుంచో వస్తూ వుంది. నేనిలాగే వస్తున్నా. తను, నావెనకాతల రావడం నే గమనించలా. ఫ్యాంట్ కాళ్ళు శుభ్రంగా మోకాళ్ళ దాకా మడత పెట్టేశా..చెప్పులు తొడుక్కున్నానో....లేదా కాంయితంతో చుట్టి....

మొహం ప్రొద్దున్నించి కారిపోయిన చెమటతో కాస్త 'ఉప్పు' కూడా పేలిపోయింది. అదృష్టం పారీస్ కార్నర్‌లో అలా దారి కాసింది మరి. మామూలు శైపిస్టని. ఈమధ్య కాస్త లావెక్కిసోయేనుట కూడా. అని మా హొటలు వాడు అన్నాడు. 'కోశా' డేమో మరి!

ఆవేళ నేనేమో యిందాకా వెళ్లిన 'వెత్తలపాక్' ఛాయా జాగాలో వున్నానన్నమాట. అతని మీద నేను 'చెంగున'న గెంతినట్లే ఆమె నా మీదకు ఆనాడు గెంతింది!

ఆమె చేతిలో గొడుగుంది.

నన్నని ఆ చేతికి రిస్టు వాచీ వుంది.

రెండో చేతిలో 'జిప్' గల ఎఱ్ఱని వానిటీ బ్యాగ్ వుంది.

కుచ్చిళ్ళు జాగర్తగా సాటిన్ లంగా స్పష్టంగా కనపడుతూ వుండగా ఎత్తి పట్టుకుని, వానిటీ బ్యాగ్ చేత్తోనే వాటినీ పట్టుకుని, వయ్యారంగా వస్తోన్న మాయ...నామీద.. యించుమించు నా మీదే పడ్డది. పడాలనుకోలేదు. కాని అలా జరిగింది.

హడిల్ చచ్చేనంటే నమ్మండి.

'సారీ' అని నేనే ముందనేశాను

షాక్ తగిలినట్లు 'ఝల్లు' మంది నాకు.

అలాగే అయింది. 'షాక్' కొడితే ఎలా వుంటుంది. ఝల్లు మంటుంది మనం చచ్చిపోకుండా బ్రతికే వుంటాం! ఆహా! అదో గొప్ప అనుభూతి కదూ!

"వో..నెవర్‌మైండ్" అన్నది. ఆమె నా'సారీ'కి బదులుగా, క్షమించాను ఫో అన్నట్టు పయిట సర్దుకుంటూ గొడుగు మీద ఆసరాగా తాను నేల మీద పడిపోకుండా ఆదుకున్న 'మాయాదేవి'!


చెప్పాను కదూ.. పేలగా సన్నగా నాజూగ్గా వుండే రకం కాదు మాయాదేవి. కండపుష్టి దండపుష్టి గల అమ్మాయే. వానపడ్డ రోడ్డు 'చితచిత' జారుతున్నది.

మాయాదేవి కట్టుకున్నది పయిటంచు మీద నుంచి యింకా లేబిల్ కూడా చింపని కొత్త నైలాన్ చీరె. రంగు ముదురు పసుపు పచ్చ. అందు తన మాటపాతికా లేక మూటముళ్ళై పౌనుల బరువు నంతా నేలపాలు చేయకుండా ఆ గొడుగు మీదనే ఆనుకున్నది.

కాని వచ్చిన యిబ్బందంతా నాకే. అందమైన పడుచుపిల్ల అలా మీద పడిపోతూన్నదే అన్న భయంతో, మోకాళ్ళు వొంచి, అప్రయత్నంగానే వంగున్న నాకు సరిగా డొక్కలో, మాయాదేవి గొడుగు వచ్చి గుచ్చుకుని వుంది. అంతే!

దాని మీదనే ఆ'లతాంగి' తన చీరె బురద, కాకుండా, తాను క్రిందపడగా జనం ఆ దృశ్యం విరగబడి చూడకుండా తనను తాను కాపాడుకుంది! మీకీ అవస్థ యిప్పటికీ అర్థం కాకపోతే యిక స్వానుభవంతో తప్ప అర్థం అవదులేండి!

చివరికి ఆవిడ తన గొడుగు తీసుకున్న తర్వాత నిటారుగా నా బిదడుగుల నాలుగంగుళాల యెత్తూ






## మాయ

నిలబడి, డొక్కలో తడుముకుంటున్నట్లు తెలియకుండా తడుముకుని 'వూ' మన్నాను.

ఓ భాషలో తిడుతుందా? అని ఆలోచిస్తున్నాను. వేషం మర్యాదగానే వుంది. చూద్దాంలే అని తిట్లు తినడానికే సిద్ధపడ్డాను.

'పాపం' అన్నది ఎర్రని చిన్నపెదాలు కదిపి. 'పాపం' అని వుంటే యేబాధా లేకపోను. కాని తెనుగులోనే జాలిపడ్డది మాయాదేవి. (అప్పటి కాపేరు నాకు తెలియదు)

ఎక్కడలేని కోపమూ ఒక్కసారి వచ్చింది నాకు!

"నీ మొహం! గుర్రమంత ఆడపిల్లవి, నా డొక్కలో చచ్చేలా గొడుగుతో పొడిచేసి యింకా పాపం అంటావేమిటీ? అందామనుకున్నాను. కాని పెదాలు విడితే వొట్టు!

"మరేం ఫర్వాలేదులెండి! మీకేం దెబ్బ తగల్లేదు కదా?" అన్నాను నాలిక తడుపుకుంటూ. డొక్కలో పోటు డొక్కలోనే అదుముకుని!

అలా అయింది యీ పరిచయం.

అబ్బ! ఇంకా నాలుగు సందులు దాటాలి. హైకోర్టు నెత్తి మీద లైట్‌హవుస్ వెలిగింది. తిరుగుతోంది. అయ్యెయ్యో! మాయా అక్కడ వానలో, (మునురే అనుకోండి. వాన మొత్తేయడంలేదు) ఎంతసేపైందో నుంచొని ఎదురు చూస్తో! ఏమనుకుంటుందో. తిడుతోంది కాబోలు. పైగా ఎక్కడికి వెళ్దామంటుందో......

సరిగ్గా జ్ఞాపకం వొచ్చింది. జేబులో చూసుకున్నాను. పర్సు లేదు నాకు. నాలుగే కాయితాలు చేతికి తగిలాయి. అందులో ఒకటే రెండు రూపాయిల కాయితం. మిగతావి రూపాయి కాయితాలే! నాకు కుంగిపోతున్నట్లనిపించింది. ఈ డబ్బులేం సరిపోతాయి!

నాలో ఉత్సాహం చస్తోంది.

ఎంత హాయిగా వుంది. ఆవేళ కూడా యిలాగే వున్నది. బరువైన మేఘాలున్నాయి ఆకాశం మీద. దీపాలు వెలిగే సరికి యీరోడ్లన్నీ ఆవేళ యెంత బాగున్నాయని.. ఇవాళ కూడా అలాగే వాన. అదే వాతావరణం. మాయకు వస్తానని చెప్పాను. 'ఎక్కడకైనా పారిపోదాం' అన్నాను.

"కాని యెక్కడికి పారిపోతాం. అన్నీ కలిపి ఐదొందలు పైసల్లేని బ్రైపిస్ట్ రమణా! ఎక్కడికిపోతావ్?"

కారు క్రింద పడిపోతే...ఆస్పత్రిలో పడేస్తారు. మాయకు యీసంగతి యెలాగో అలా తెలుస్తుంది. తను వస్తుంది "సారీ" అంటుంది.... యిప్పుడీ "అప్పాయింట్‌మెంట్" ఎలా తప్పించుకోడం మరి?

సినిమాకి వెళ్లాలంటే? పోయిన శనివారంలాగ, మెరినాకి వెళ్లి పీచ్‌మల్బా తినాలంటే? వాన మొత్తేస్తోంది...తడిస్తే జలుబుచేస్తుంది. మనం టాక్సీలో పోదాం రాండి అంటే....

ఏమన్నా సరే. నాదగ్గిర తంతే మరో పైసాలేదు. జనం అటూ యిటూ ప్రవాహంలో కొట్టుకుపోతున్నారు. ఒక్క తెలిసిన మొహంలేదు. అప్పైనా యిచ్చే నాధుడుంటే బాగుణ్ను... కావాలంటే వడ్డీ యిస్తాను...

అంతలో రానే వొచ్చింది బ్రాడ్వే అనే సందు...

45 వ పేజీ చూడండి

# మాయ

(12 వ పేజీ తరువాయి)

అందులో బ్రాడ్వే అనే థియేటర్.

"ఆహా! మాయ!!.. ఎంత సేపయింది నాకోసం ఎదురు చూస్తూ వుండి?" పరిగెడదామనుకున్నాను. జనం చూస్తే నవ్వుతారని భయం వేసింది!

అప్సర్సలా వుంది. అదేమిటో మాదిరిగా జుత్తంతా పైకి తీసి అలాఅలా మీదకు కట్టుకుంది. అజంతా శిల్పంలాగో, షర్మిలా టాగోర్ లాగో నాకే తెలియదు. పొడుగ్గా వున్న మెడ మీద గుండ్రని మొహం మీద నల్లగా కోలగా ఎత్తుగా ఆ'ముడి' గుడిగోపురంలా వుంది.

నేనింత ఆలస్యం చేశానని కాబోలు కొంచెం మొహాన చిరాకు కనపడుతోంది. మాయను చూస్తే యివాళ ఏదో పెద్ద ప్లాను మీదే వున్నట్లుంది. కొత్త చీరె కట్టుకుంది. ఒక చేతిలో చిన్న గొడుగు కూడా వుంది. మూడు ముస్తాబులూ ఐ వచ్చింది. వాళ్లాఫీసుకి శలవు యిచ్చేశారు కాబోలు.

నన్ను చూస్తూనే కోపంగా నవ్వేసింది. "సారీ! లేటయింద"న్నాను బుద్ధిగా ప్రక్కగా వెళ్లి నిలబడి. "నిన్ను పోల్చలేనంత బాగున్నావ్" అన్నాను. "ఈ 'బస్టాప్' లో నిలబడ్డ ఫాషన్ మోడల్ అనుకున్నావా?" అంది గోముగా, చిరాగ్గా.

కారణం చెప్పాను. అందులో సగం అబద్దాలే చెప్పాను. ఒట్టు! అంతవరకూ నే చెప్పిన అబద్దాల్లో యేఒక్కటీ నేనదివరకు వూహించినవి కావు. అప్పటికప్పుడు అలా వచ్చాశాయంతే!

ఒక బస్ వొచ్చింది!

'వెళ్దామా' అన్నాను. అబబ్బ! మాయ ఎంత 'యిది'గా వుంది! తాజాగా తయారై వచ్చింది. నాకే సిగ్గేస్తోంది. ఏదోలా వుంది.

"వానలో బురదలో బస్సెం ఖర్మ!"నీ బ్రతుక్కింతేనా అన్నట్లు చూసింది అంతలో మాయ.

"కూ(వ)మ్ రివర్‌లోకా?" అంది. చెప్పానుగా. తన ధోరణిలో నవ్వింది. దానర్థం "వెధవా?" అనేనా కావొచ్చు 'డార్లింగ్' అనేనా కావచ్చు.

"కాదూ! మరెక్కడికి?" అంటూ జేబులో ఐదు రూపాయిల విలువైన నాలుగు కాయితాలను ఒక చేత్తో భద్రంగా జేబులోనే పట్టుకుని అడిగాను.

బస్సు వెళ్లిపోయింది!

"ఇంచక్కా సినిమాకి పోదామనుకున్నాను" తన చిన్ని గడియారాన్ని యిలా చూసుకుంటూ అన్నది.

"బాగుంటుంది కాని, ఏంచూస్తాం పాడు సినిమాలు...వెధవది బోలెడు..రష్షూ, రద్దీ" విరక్తి ప్రకటించాను. నీళ్లు నమాల్తున్నట్లు మాటలు వస్తున్నాయి నాకు.

"మరెక్కడకి పోదాం?"

"ఎగ్జిబిషన్ వుందిగా"—బ్రహ్మాండమైన నా ఐడియాకి నేనే మురిసిపోయాను.

"జూ"కి ఎందుకు పోకూడదూ?"

"పోవచ్చును కాని....యిప్పుడుండదు" అన్నాను సిన్సియర్‌గా. వెటకారం చేస్తోందని తెలియదు నాకు.

మాయ గొణుక్కుంది. విసుక్కుంది. నేను బొత్తుగా రొమాన్స్ తెలీని ఘటంలా క్రుంగిపోయాను.




నిరాల


వేరు మాదిరి ఒక ఉతికే సబ్బు

వేరు మాదిరి రూపము: నిరాల సబ్బుతో ఉతికిన బట్టలు వేరు మాదిరిగా కనబడతాయి — తెల్లటి బట్టలు ఎక్కువ తెల్లగాను, రంగు బట్టలు ఎక్కువ ఉజ్వలంగాను వుంటాయి!

వేరు మాదిరి పని: వాడి చూడండి, దాని ప్రభావము! నిరాల అత్యుత్తమంగాను, త్వరగాను ఉతుకుతుంది. మురికిని పూర్తిగా తొలగిస్తుంది.

వేరు మాదిరి ధర: నిరాల యొక్క సమృద్ధయిన నురగ అంత సబ్బుతోనే ఎక్కువ బట్టలను ఉతుకును. నిజంగా, మీరు సొమ్మును మిగుల్చుకో గలరు!

నిరాల — వేరు మాదిరి సబ్బు.
దానిలో జంతువుల క్రొవ్వు లేదు.




ASP/N-7 TEL.

తుంగభద్ర ఇండస్ట్రీస్ లిమిటెడ్, కర్నూలు.

జేబులోని రూపాయి నోట్లని పిల్లలు పెడితే ఎంత బాగుణ్ను?

"అహా.....అదికాదు మాయా! మనం ఎగ్జిబిషన్‌లో అయితే యీచల్లని వాతావరణంలో యించక్కా....."

"వూ....ఇంచక్కా...." వెక్కిరించింది. వెక్కిరించినా బాగానే వుంది మాయ.

ఏం చెయ్యాలి!? షాపింగ్ చేస్తానంటుందా, ఏం? కొంపదీసి...చస్తాం..సినిమాకే గతిలేదు. నేను షాపింగ్ ఏం చేయిస్తాను ? అదీగాక మాయకు అన్నీ వున్నాయి....ఒక్క రిబ్బన్ తప్ప. ఇంకేం కొనుక్కుంటుందిలే అనుకొని...అంతగా అయితే అది కొనియివ్వొచ్చును. అనుకున్నాను. కాని అలా అని బయటికి చెప్పలేదు.

"హాయిగా ఎక్స్‌ప్రెస్సో కాఫీ త్రాగుదాం"అన్నాను గొప్పగా.

పెద్దపెద్ద కళ్ళు మాయవి. చింతగింజల్లా ముడుచుకుపోయాయి.

"నీకు మేనత్త కూతుళ్ళు మేనమామ కుమార్తెలూ లేరా?" అడిగింది కసిగా.

ఉన్నారనాలా? లేరనాలా?.....ఇంతకీ మేనత్తలు, మేనమామలూ లేని నాకు వాళ్ళెలా వస్తారు... అందుకనే "లేరే" అన్నాను.

ఈలోగా ఒక టాక్సీ పలకరిస్తూ వెళ్ళిపోయింది. (అంటే హారన్‌వేసి పోయిందన్నమాట.)

"మరి యీ 'జంతుశాల' కీ, ఎగ్జిబిషన్‌కి తీసికెళ్ళడం.....అదుగో ఏనుగు, యిదుగో సముద్రం అని చూపెట్టే అలవా టెక్కడయింది ? అదేం సరదా బాబూ!" అన్నది నవ్వుతూ.

ఎక్కడైందీ? ఎక్కడా అవలేదు. ఆ మాట కొస్తే మాయతో పరిచయం లేనప్పుడు నేను యిలాంటి సమయాల్లో సినిమాకే వెళ్ళేవాణ్ణి.... ముఖ్యంగా శివాజీ, సరోజాదేవి అంటే నాకు యిష్టం! కాని అప్పుడూ సినిమా అంతా కలిపి, రెండూ రూపాయిలే అయేది!

"సరే! యిప్పుడూ టయిమైపోయిందిగా..... యీ థియేటర్‌లో......" అని మొదలెట్టాను.

నామాటలకు మాయ ఎర్రని పెదాలు. అందమైన కనుబొమలు చక్కని శరీరం..... కోపంతో కదులుతున్నాయి. నేను గమనించాను.

"మావూళ్ళో చుట్టలు కాల్చేవాళ్ళు కూడా యీ థియేటర్‌కి రారూ.....ఇదేం సినిమా యిక్కడాడుతున్నదీ ? సెన్సేషన్ పిక్చర్ సార్!" అంది. వాళ్లవూరు కర్నూలు కాబోలు. చెప్పిందికాని మరిచిపోయాను.

"చీకట్లో కూచొని యిటు వాళ్ళు అటువాళ్ళూ విసుక్కుంటారేమోననే భయంతో మాట్లాడకుండా చిత్రంచూసి, ఆనక లైట్ లు వెలగంగానే హడావుడిగా గుడ్‌నైట్ అంటూ బస్సులకోసం పరిగెట్టడమేగా సినిమా" నేనుకూడా ఘాటుగా మాట్లాడాను. "హాయిగా! కబుర్లు చెప్పుకుంటే బాగుండదూ?" అన్నాను.

థాంక్స్! వస్తా....... నువ్వు యిలాగే యీబస్సు షెల్టర్‌లోనే తెల్లార్లూ నిలబెట్టేలా వున్నావ్" అంది మాయ! మాయముక్కుఎర్రగా వుంది! బాగా కోపంవస్తే అలా అవుతుంది.

కణతలు నొక్కుకుంది!

# మాయ

"ముందు కాఫీ త్రాగుదాం పద!" అన్నాను. నాకు తెల్సు మాయకు ఏర్ కండిషన్డ్ థియేటర్లో రిజర్వ్‌డ్ క్లాసు క్కూడా టిక్కెట్‌లు దొరకవి ఎమ్‌జీయార్ బొమ్మంటే యిష్టం. కాని అది యిప్పుడు నా తరమా?

"ఎక్కడ? 'బుడ్డి దుకాణంలో' నా కాఫీ త్రాగుతాం?" అడిగింది మాయ (ఎంత వేళాకోళం.)

"ఉహూ.....ఎగ్జిబిషన్‌లో 'ఇండ్యాకాఫీ బార్'లో"

మదరాసుకు పచ్చ చీరా, అదే రంగు సిల్కు బ్లవుజూ వేసుకున్న మాయ "సరే ఆ తిరణాలకే పోదాం పద" అన్నది అయిష్టంగా. ఎట్టకేలకు.

నాకు బస్సులో వెళ్ళాలనే ఉంది. కాని ఆ మాటలనడానికి ధైర్యం చాల్లేదు.

"సంగమ్ సినిమాకి వెళ్దా మనుకున్నాను. నువ్వేమో వేళ చూసుకుని దాని యింటర్‌వెల్ అయిపోయాక వచ్చావ్" అంది.

నేను నసిగాను. నాకు తెలియదుగా అన్నాను. ఈసారి అడ్వాన్స్ బుకింగ్ తీసుకుని వెళ్దామన్నాను.

"అసలు హాయిగా బీచ్‌కే వెళ్దాం. కాని యీ పాడు క్లయిమేట్....యిప్పుడేగా వాన వెలిసింది...." అన్నాను. "పీచ్ మల్బా తినాలనుంది నాకు" అన్నాను. ఇంకా ఎన్నో యిలా అన్నాను. నిజంగా నాకు అలాంటి కోర్కెల్లేవు. ఉన్నా నా తాహతుకి యిప్పు డదీ యెక్కువే. నాకున్న కోర్కె ప్రస్తుతం ఒక్కటే! యీ ఐదు రూపాయల్తో మాయ దగ్గర పరువు దక్కించుకుని బయట పడటం !

పైగా ఆకలిగా వుంది. ఏదైనా యింత వేడిగా వేరుశనక్కాయలైనా మిరపకాయ పకోడీ లైనా తింటే బాగుండును.

మాయ క్కూడా అలాగే ఉందేమో.

"దవడలు చలికి సలుపుతున్నాయి. పీచ్‌మల్బా, ఐస్‌క్రీం, ఐస్‌ఫ్రూట్ యింతేనా? ఏంబిషన్సు!"— నవ్వింది మాయ.

చివరికి నేనూ మాయా రాజీపడ్డాం.

టాక్సీలో కూచున్నాం. నా గుండెలు పీచు పీచుమంటున్నాయి. ఇంత అందమైన మాయ, యిలా యీ చల్లని వాతావరణంలో వెచ్చగా నా ప్రక్కని కూచున్నప్పుడు. మ రో క సా రై తే నా ? మరోసారైతేనా?......ఎవరిలా వుండేవాణ్ణి ?...... 'రాజా'లా, 'నవాబ్' లా, 'స్టార్'లా... లక్షాధికారిలా ఉహూ....బ్రహ్మాండంగా ఉండేవాణ్ణి.

టాక్సీ మవుంట్‌రోడ్‌మీదకు మెల్లగా సాయంకాలం ట్రాఫిక్‌గుండా ప్రాకుతున్నది. అవతల తుంపర పడుతున్నది. మళ్ళీ ఆగిపోతున్నది. నాకు ఆ వానలో పరిగెత్తాలనుంది. ఆ మాటే అన్నాను.

మాయ నవ్వింది. నా చెయ్యి తన చేతిలోకి తీసుకుంది.

"నీ కోర్కెలన్నీ రూపాయిలు యీ దేశంలో పుట్టక పూర్వానివి రమణా" అంది. అందులోని దెప్పి పొడుపును గ్రహించే స్థితిలో లేను నేను.

"నాకు ఎన్నాళ్ళగానో వుంది వో కోర్కె." అన్నాను.

మాయ శిరోజాలంకరణ నాకు నచ్చలేదు. కాని కమ్మని వాసన వేస్తోందామె జుట్టు!

మాయ కిలకిలా నవ్వుతూ "ఏమిటో అది..... బస్సులో మైలాపూర్‌వెళ్ళి అక్కడ గుళ్ళో కొబ్బరి కాయలుకొట్టి.....ప్రక్క కిళ్ళీకొట్లో "లవుజు" బిళ్లలు కొనుక్కుని ప్రసాదంలో కలిపి తినడమా?" అన్నది.

గొప్పగా నవ్వుతోంది మాయ! టాక్సీవాడు కూడా యిక కేవలం రోడ్డుమీదే తన 'దృష్టి' కేంద్రీకరించడం తెలివి తక్కువ అనుకున్నాడు.

నాకు కొబ్బరికాయ ముక్కలు యిష్టం అని మాయ నోట విని నేను "స్టన్న"యిపోయాను.

ఈ సంగతి మాయ కెలా తెల్సు?....మాయ అసాధ్యురాలు.....నా గుట్టు పరువు అన్నీ యిలా యీ రోడ్డుమీద......

"కాదు" అన్నాను కర్కశంగా కోపంగా. "నాకు జెయింట్ వీల్ ఎక్కాలనుంది! " అన్నాను.

"నాకు వో 'లావిష్లీ' కొనుక్కోవాలనుంది" అన్నది మాయ.

"అదేమిటీ?" నేను నిజంగా తెల్ల మొహం వేశాను.

"అదే...వూలుతో చెస్తారూ.....స్వెటరీ అంటారూ....." నన్ను రెండు భుజాలమీద చేతులు వేసి కొంచెం వెనక్కి త్రోసి నవ్వుతో వేళాకోళంగా వివరించింది మాయ.

నా గుండెలు జారిపోయాయి!

"ఎగ్జిబిషన్‌లో 'జైంట్ వీల్' మాత్రం వుంటుంది" అన్నాను.

"రంగుల రాట్నం కూడా ఉంటుంది" కొంచెం నిరుత్సాహంగానే అన్నది మాయ.

టాక్సీ మీటర్ రెండు రూపాయిలదాటిపోతోంది. నా 'నాడి' వేగం కూడా.....పరిగెడుతోంది.

* * *

నియాన్‌లైట్‌లు, ఫ్లడ్‌లైట్‌లు, లౌడ్‌స్పీకర్‌లు, కార్లు, కార్ల హార్న్‌లు...మామూలుకన్నా తక్కువగానే అయినా కోలాహలంగా ఉంది ఎగ్జిబిషన్ ఆవరణ.

మాయ వానిటీబాగ్‌లో ఎంత ఉందో నాకు తెలియదుకాని రెండు టిక్కెట్‌లు కొన్నాకా నా దగ్గిర యిక ఉన్నది రూపాయిమీద కాస్త చిల్లర అంతే.

మొదట కుడిప్రక్క కాఫీ దుకాణాలు, ఫ్రూట్ జ్యూస్ షాపులూ ఉన్నాయి. ఎడంప్రక్క పద్నాలుగు, 'ఫారీ' పద్దెనిమిదీ.....ఎన్నో కొన్ని అన్ని రాష్ట్రాల చేనేత దుకాణాల్లూ ఉన్నాయి. ఒక దగ్గర పీచు మిటాయ్‌స్టాల్ కూడా ఉంది!

దూరంగా, అద్భుతంగా నియాన్‌లైట్‌లతో నిలువుగా పడుతూ, లేస్తూ రంయ్, రంయ్ మంటూ మేఘాలతో నిండిన ఆకాశాన్ని వింతగా మసగ్గా వెలిగిస్తూ "జైంట్ వీల్" తిరిగిపోతోంది.

చిన్నప్పుడు మా వూళ్ళో అంటే తణుకులో వోసారి తిరణాలకి నేను రంగుల రాట్నంమీదనుంచి పడ్డాను. వారం రోజులు జ్వరం కాసిందిట.

ఇప్పుడు యీ రూపాయిన్నర చిల్లర డబ్బుల్తో మరి చేసేదిముంది గనుక!

నేనూ మాయా కలిసి ఆ 'జైంట్‌వీల్' ఎక్కుదామనుకున్నాను. అక్కణ్ణుంచి నేను పడిపోదామని కూడా అనుకున్నాను. (దుఃఖం వస్తున్నది మరి)

కాఫీ తాగుతున్నప్పుడు దానికేసి వేలు చూపెట్టి చూపిస్తూ.

మాయకి అదొక్కటి తప్ప మొత్తం ఎగ్జిబిషన్ అంతా కావాలన్లేవుంది. ఉల్లాసంగాచూస్తోంది. అక్కడన్నీ అమ్ముతున్నారు దుర్మార్గులు! నా మాయకన్నీ కావాలి కాబోలు!! (నేనూ, పీచు మిఠాయి, జైంట్ వీలూ తప్ప.)

చెప్పులు, నగలు, చీరెలు, బొమ్మలు, గాజులు, తట్టలు, బుట్టలు అంటే వానిటీబాగ్‌లు సహా సమస్తం అమ్మేస్తున్నారు. మాయ ఆ ఎగ్జిబిషన్ కాంతుల్లో మెరిసిపోతోంది! మాయలో ఆ కాంతులు ప్రతిఫలిస్తున్నాయి!

నాకు భయంగావుంది. ఇక యిప్పుడు మరో కప్పు కాఫీ త్రాగాలన్నా నా దగ్గర ధైర్యంలేదు.

నాకు ఒక్కటే రక్షణవుంది.

అదే ఆ రాక్షసి రంగులరాట్నం. నిలువుగా పైకి లేస్తూ, క్రిందికి దిగుతూ, ఎవడో మాయాసురుడు త్రిప్పుతున్న చక్రమనుతాబాలా, 'ఉప్పుల పొట్లాంలా......' తిరుగుతోంది! నేలమీద అక్కడక్కడా బాగా బురదగావుంది. మాయ అది చూసి విసుక్కుంది.

"జైంట్‌వీల్ నువ్వు యెప్పుడేనా యెక్కావా" కాఫీ త్రాగడం అయాకా బయటికి వచ్చాకా అడిగాను.

ఒకవేపు 'డాక్యుమెంటరీలు ఏవో చూపెడుతున్నారు. రెండోవేపు గవర్నమెంట్ వాళ్లవే ప్రణాళికల స్టాల్సులు యించుమించు నిర్మానుష్యంగా ఉన్నాయి. మూడోవేపు దూరంగా ఎడ్వర్టయిమెంట్ స్లయిడ్స్ తెరమీద వేస్తున్నారు.

మాయ జైంట్ వీల్ వూసెత్తలేదు. కాస్సేపు సోపులూ, పౌడర్‌లు, రబ్బర్ పిల్లోలు అవీ ప్రకటనలు చూశాం.

మధ్య మధ్య నేను నిలువుగా తిరిగే "ఆ రంగుల రట్నా"న్నే చూస్తున్నాను. దాని 13 ఉయ్యాలల మీద యిద్దరేసి చొప్పున కూచున్నారు. వాళ్లు హాయిగా పైకి లేస్తున్నారు. కెరటాల "అంచున" కూచున్నట్టు! ఆకాశం.....మహానగరం అన్నీ చూస్తున్నారు.....దిగుతున్నారు. కేరుతున్నారు. అమ్మో అంటున్నారు. భయపడుతున్నారు....అరనై పైసల్లో నాకూ మాయకూ కూడా అద్భుతమైన ఆ 'థ్రిల్' లభ్యమవుతుంది.

అరుదైన 'థ్రిల్' అది!

మాయ అంటోంది. "వెధవది! హంబగ్ అది. 'ఫలానా' లిప్‌స్టిక్ "షేడ్" గా అయిపోతుంది. కొత్త అదృష్టయిజామెంటే"నని నన్ను తట్టి మరీ చెపుతోంది.

"సలానీ స్నో కొత్తది. అదో ఆ సాదన బొమ్మ వున్నది. అదే బాగుంది" ఇలాగే చెప్పుకుపోతూంది.

కొత్త రకం వస్తువులమీద మోజు! నా జేబులో చెయ్యి పెట్టి చూసి మరీ మాయ యివి "క్లైక్" చెయ్యగలదా?......ఏమో "ఏ బ్రతుకింతేనా?" అని పారిపోతే......

నా తరంకాదు. కావాలంటే కూ(వ)ప నడిబోవడి ముక్కు మూసుకుని చస్తానుకాని మాయ దగ్గర నా దరిద్ర నారాయణ మోహం బయట పెట్టలేను.....


దుకాణాలకేసి, చెప్పులు గాజులూ మాత్రమేనా; అవి ధరించినవాళ్ల వేపు కూడాచూసి, తనను తాను వాళ్లతో బేరీజు వేసుకుంటుంది. వీళ్లలో చాలా మందికన్నా తనే "మిన్న!" గా ఉంది!

చివరికి జైంట్ వీల్ దగ్గరకు వచ్చాం! హాయ్!

"ఛీ" అంది మాయ.

"బాగుంటుంది మాయా ! భయమా?" అన్నాను. ఉడికించుతున్నట్లు మొహం పెట్టి!

"మా కొలీగ్ సినిమాకి రమ్మంటే రానన్నాను"

మీరు కారులో కూర్చొని వుండగానే క్షణాలలో టెలివిజన్ కౌంటర్‌వద్ద మీ చెక్కులకు డబ్బు ఇచ్చే సౌకర్యాన్ని ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ వారు తమ కేధిడ్రల్ బ్రాంచిలో ఏర్పాటు చేశారు. ఇట్టి సౌకర్యం ఏర్పాటు చేయడంఇండియాలో ఇదేమొదటిది. ఇదే విధంగా క్షణాలలో మీరు బ్యాంకులో డబ్బుకూడాకట్టవచ్చు.

మౌంట్ రోడ్.

IOB

# ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు: 151, మౌంట్ రోడ్, మద్రాసు-2

యం.సిటి. ముత్తయ్యా
చైర్మన్

కె.యం. నంజప్ప
జనరల్ మేనేజర్

అంది మాయ నిండవేస్తూ. "పోవాల్సింది" అన్నది బాధగా.

ఎవరా కొలీగ్ (ఆడా? మగా?) అనే ధైర్యం నాకులేదు. మరోసా రెప్పుడేనా అడగాల్సిందే!

"ముంత కింద పప్పూ, మామిడకాయబద్దలూ, వేరుశనక్కాయలూ, తిరణాల సరదా, మంచం మిఠాయి యివన్నీ నిన్ను వదల్లేదా! సిటీలో నాలు గేళ్లై ఉంటున్నారుకదా! రమణ్"

ఇక తిట్టడమే నన్నమాట! ఆరంభమైంది. ఆగదు.

నే నన్నాను. "చూడు మాయా! ఎవరేనా తెలుగువాళ్లు వింటే ఏమనుకుంటారు? కాస్త మెల్లిగా......రేపు....."

"నన్నా? ఏమనుకుంటారు యిడియట్ నను కుంటారు......నే నా జైంట్‌వీల్ ఎక్కను. నా 'శారీ' క్లాస్' అయింది. చిరిగినా, మాసినా నీసొమ్మేం పోయింది?" మాయ అటు తిరిగిపోయింది. నాకు ఎవరో హృదయంలో కొట్టినట్లయింది!

నాలో వోపికపోయింది. నన్ను, నా నెలాఖరి దరిద్రాన్ని మాయ అవమానం చేసింది. కాని మాయ చాలా అందమైనది! నవనాగరికమైనది. నాకన్నా బహుశా ఎక్కువే చదువుకుందేమో.

# మాయ

"యూరోపియన్ కన్సర్న్" లో రిసెప్షనిస్టుగా ఉంటోంది. నేను ఎలా వదులుకోను. ఎలా ఎదిరించను? ఎలా వాదించను?

"తెనుగువాళ్లు మాయా" అన్నాను. ఎవరో యిద్దరమ్మాయిల్ని చూసి భయంగా.

"లెట్ దెమ్ హేంగ్! ఐ గె టేంగ్స్!" మాయ విసురుగా జరిగింది.

"రా! టిక్కెట్లు కొంటున్నా" నేను నడిచాను.

జైంట్‌వీల్ అద్భుతంగా ఆగింది. గంట కొడుతున్నాడు వాడు. మళ్లీ మరో బ్యాచ్ టిక్కెట్లు కొనుక్కుంటున్నారు. నేను యింకా ముందుకు నడిచాను.

మాయ హైహీల్డ్ జోళ్లు వేసుకున్నది. గట్టిగా గట గటా అడుగులు వేస్తూ వచ్చింది. నా మొహంలోకి చూసింది.

"డామిట్! ఐడోంట్ వాంట్" అంది.

"తెనుగులో అను.....నీ పుణ్యం ఉంటుంది. కొనేశాను టిక్కెట్లు" అని నేను తన చెయ్యిపట్టు కొని మా దగ్గరగా ఆగిన జైంట్ వీల్ తొట్టెలోకి ఎక్కుదాం రమ్మన్నాను. జాలిగా దీనంగా వుంది నా ధోరణి.

'శీఘ్రం పోవటం' లాంటి మాట లేవో విన పడుతున్నాయి. మరోజంట ఎక్కేశారందులో. నాకు తలతీస్తున్నట్లుంది.

ఆజంటలోనమ్మాయికి భయంగావుంది. 'అమ్మో' అంటూంది. కాని భర్త వీల్లేదు అన్నాడు. "పార్వతి యుల్లే" అన్నాడు. అంతే ఎక్కేసింది ఉత్సాహ యిల్లాలు!

నావొళ్లు మండి పోయింది.

ఇంతలో చిన్న చినుకులు పడ్డాయి.

జైంట్ వీల్‌గంట గణగణా మ్రోగుతోంది.

"రా, మాయా! ప్లీజ్!!"

ఆఖరి తొట్టెవొచ్చింది. ఎక్కేయాలి యింక లాభంలేదు. వెనకాతల యింకా జనంవున్నారు. ఎక్కేశాను.

"రా" అన్నాను. ప్రాధేయంగా జాలిగా, షడ మందిలో దానిమీదనుంచి గెంతేయలేక.

"నో" అంది మాయ. ఒక కాలు ఎత్తి తొట్టెలో వేయబోయినది. అంతలోనే అహంకారంతో వెనక్కి వెళ్లిపోయింది.

జైంట్‌వీల్ తిరగసాగింది.

గెంతేద్దామనుకున్నాను. ఎవరో మిగతా "తొట్టె" ల్లో వాళ్లు నవ్వుతున్నారు. కేరుతున్నారు. (నన్ను చూశా?)

మాయ ఉక్రోషంగా, కోపంగా దెబ్బతిన్న నాగులా వెళ్ళిపోతోంది.

పైన మేఘాలు చీకట్లలోవెల్తుర్ని కక్కుతున్నాయి. నగరం దీపాల శోభతో మరో ఆకాశంలా నక్షత్రాలున్నట్లు వెలుగుచుక్కలు పర్చుకుని వుంది. కళ్లు తిరుగుతున్నాయి. మళ్లీ ఒళ్లు జోగుతోంది.

"జైంట్ వీల్" తిరుగుతోనేవుంది. వేగంపుంజుకుంది. కళ్లు యింకా యింకా తిరుగుతున్నాయి. పైకి లేస్తున్నప్పుడు నగరం, క్రిందికి దిగుతున్నప్పుడు ఆకాశం.....దూరంగా దగ్గరగా మాయగా వుంది. అంతా......నా కింకా మాయ ముదురాకుపచ్చని చీరతో మాయ!.....కనపడుతున్నట్లేవుంది.

నేను జేబులో చెయ్యి తీసేశాను. ఇక యీ నాలుగు డబ్బులూ రాలితేనేం. నడిచి పోగలను..... లేదా తెల్లార్లూ యిలాగే యీ జైంట్‌వీల్‌లో..... నాకు వెరితిగావుంది. అంతా అసహ్యంగా,...... అదోలా ఉంది.

తిరుగుతున్న "జైంట్ వీల్" మీదనుంచి చూసిన మాయ ఎటుకేసి వెళిపోయిందో కూడా నాకు యిప్పుడు అంతు పట్టంలేదు.

మాయ వుంటే నిజంగా ఎంత 'థ్రిల్' ఉండేదిప్పుడు!

జైంట్ వీల్ ఆగింది కాబోలు. వాడు దిగమన్నదాకా నాకు తెలివే రాలేదు.

మళ్లీ వాన అసహ్యంగా కురుస్తోంది. చిరాగ్గా వుంది. 'మాయ' వెళ్లిపోయింది! ఇక బస్ దగ్గరికి వెళ్లాలి. 'క్యూలో' నిలబడ్డాను. కాళ్లు పీకుతున్నాయి. బస్సు రాదు.....

"మాయా! మాయా! నువ్వుంటే హాయిగా నడిచేనా పోదుంగా."

"పాడు ప్రపంచం. పాడు. జీవితం పాడువాన పాడు క్లయిమేట్! ఛీ! ఛీ!" ●


మీ కేశ అలంకరణ ఎట్టిదైనా...



ఒత్తుగా, నిగనిగలాడు అందమైన నిడుపాటి శిరోజాలు మీకు ముఖ్య అవసరం.

కేశవర్ధిని




అందమైన కేశములను సమృద్ధిగా పెంచి, చక్కని అలంకరణకు సహాయపడుతుంది.

కేశవర్ధిని ప్రాడక్ట్స్, మద్రాసు—14.

50 సంవత్సరముల ఖ్యాతిగల

దృఢమైన వస్సా పిస్టల్ (Regd)



లైసెన్స్ అవసరంలేదు. నాటకములకు, సినిమాలకు మరియు ఆత్మ రక్షణకు యీ పిస్టలు చాల ఉపయోగ కరమైనది.

లిటిల్ చీఫ్ 6 షాట్లు రు. 25/-

లిటిల్ చీఫ్ 50 షాట్లు రు. 25/-

లైఫ్—టైమ్ గ్యారంటీ గలది. 50 షాట్లు ఉచితం. 6 షాట్ల పిస్టలుకు ప్రతి 100 షాట్లకు రు. 10/- అదనం. 50 షాట్ల పిస్టలుకు ప్రతి 100 షాట్లకు రు. 4/-అదనం. లెదర్ కేస్ రు. 15/- పోస్టేజి మరియు ప్యాకింగ్‌ఉచితం. ఇంగ్లీషులో మాత్రమే వ్రాయవలెను.

VASA WATCH CO,

163, (AM) Bhuleshwar, Bombay—2.